క్లుప్తంగా

బతుకమ్మతల్లి విగ్రహాల ఆవిష్కరణ



కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని గుంటిచెరువు వద్ద ఆనందపు బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మతల్లి విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే సతీమణి, మానుకోట మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ భూక్యా ఉమ గురువారం ఆవిష్కరించారు. అయ్యగారిపల్లిలో మామిడి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మతల్లి విగ్రహన్ని గురువారం సాయంత్రం మామిడి బ్రదర్స్ ప్రారంభించారు.

కార్యవర్గం ఎన్నిక



ఉమేశ్‌నాయుడు, అధ్యక్షుడు



దార్న వీరన్న, ప్రధాన కార్యదర్శి

గార్ల: ఎరువులు, పురుగుమందుల దుకాణాల సంఘం మండల నూతన కార్యవర్గాన్ని గురువారం గార్లలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా లింగాల ఉమేశ్ నాయుడు, ప్రధాన కార్యదర్శిగా దార్న వీరన్న, కోశాధికారిగా గట్టు నరేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక వర్తకసంఘం భవనంలో జరిగిన ఈ సమావేశంలో పుల్లఖండం విద్యాసాగర్, మనోజ్‌కుమార్ అగర్వాల్, పూనెం శ్రీనివాస్, తిరుపతిరావు, లింగాల భాస్కర్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

700 మంది మహిళలకు చీరల పంపిణీ



మరిపెడ రూరల్: మరిపెడ మండలం తాళ్ల ఊకల్ గ్రామానికి చెందిన కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి గ్రామంలోని సుమారు 700 మంది మహిళలకు బతుకమ్మ, దసరా నేపథ్యంలో రూ.3.50 లక్షలు తన సొంత డబ్బులు వెచ్చించి చీరలు అందజేశాడు. పార్టీలకు అతీతంగా గ్రామంలోని ప్రతి ఇంటి ఆడపడుచులకు చీరను అందజేశారు. గ్రామానికి చెందిన చిత్తలూరి ఎర్రమల్లయ్య చేతుల మీదుగా గురువారం మహిళలకు అందజేశారు. ఈసందర్భంగా గ్రామంలోని మహిళలు తమకు చీరలు అందజేసిన దాతకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచ్ తప్పెట్ల శ్రీను, కలంచర్ల తిరుపతయ్య, కొండపల్లి పుల్లయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్, వెంకటేష్, లింగయ్య పాల్గొన్నారు.

దాండియా వేడుకలు



డోర్నకల్: స్థానిక అశోక్‌భవన్‌లో గురువారం మార్వాడీలు దాండియా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రాజస్థానీ, గుజరాతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నిర్వహించిన దాండియా వేడుకల్లో జైన మతస్తులు, మహేశ్వరీ సేవాసమాజ్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించిన స్త్రీ, పురుషులు దాండియా నృత్యం చేస్తూ ఉత్సాహంగా గడిపారు.

రతన్ టాటాకు ఘన నివాళి...

పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతికి మార్వాడీలు ఘన నివాళులర్పించారు. దాండియా వేడుకల్లో రతన్ టాటా మృతికి మౌనం పాటించారు. ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

ఆరుగ్యారంటీలు అమలు చేయాలి

బయ్యారం: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు నందగిరి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని అల్లిగూడెంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకపోగా రైతుభరోసా నిధులు విడుదల చేయకపోవటం తగదన్నారు. మహిళలకు నెలనెలా ఇస్తామన్న రూ.2,500తోపాటు ఇతర హామీలను అమలు చేయాలన్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. సమావేశంలో మండల కార్యదర్శి యాకన్న, నాయకులు నారాయణ, వెంకటయ్య, రాము, వీరన్న, వస్య, లక్ష్మ, తదితరులు పాల్గొన్నారు.

పూల సింగిడి

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
- ఆనందంగా ఆడిపాడిన మహిళలు, యువతులు

ఆడబిడ్డలకు ఇష్టమైన పూలజాతర.. బతుకమ్మ వేడుక. ఎంగిలిపూల పండుగగా ప్రారంభమై సద్దుల బతుకమ్మగా గురువారం ముగిసిన ఈ సందడిలో మహిళలు, యువతులు ఆనందంగా ఆడిపాడారు. బతుకమ్మను గంగమ్మ ఒడిలో వదిలి 'పోయిరా.. గౌరమ్మ.. పోయిరావమ్మా..' అంటూ పాటలుపాడారు. వాయినాలు ఇచ్చిపుచ్చుకుని చల్లగా దీవించమని గౌరమ్మను వేడుకున్నారు. సద్దిముద్దల ప్రసాదాన్ని పంచుకుని నోరు తీపిచేసుకున్నారు. అధికారులు, సిబ్బంది అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



గూడూరులో బతుకమ్మతో బయలుదేరిన చిన్నారి

గార్ల: అతిపెద్ద బతుకమ్మ..



పెద్దవంగర: చిన్నవంగరలో..



డోర్నకల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు







కేసముద్రం: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నెల్లికుదురులో బతుకమ్మలతో మహిళలు



కేసముద్రం: బతుకమ్మలతో చిన్నారులు



దంతాలపల్లి: పెద్దముప్పారంలో భారీ బతుకమ్మ



కురవిలో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు



కురవి: సీరోలు మండలం కాంపల్లి స్కూల్‌లో..



తొర్రూరు రూరల్: వెలికట్టలో ..



బయ్యారం: రంగాపురం ముత్యాలమ్మ ఆలయం వద్ద



చిన్నగూడూరు: తుమ్మిడి చెరువు వద్ద ..



మహబూబాబాద్ రూరల్ : సెవెన్ హిల్స్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నర్సింహులపేట: బతుకమ్మలతో మహిళలు



కొత్తగూడ: మహిళలతో కలిసి బతుకమ్మను తీసుకెళ్తున్న మంత్రి సీతక్క కోడలు కుసుమాంజలి



గంగారం: బతుకమ్మవేడుకల్లో మహిళలు



మహబూబాబాద్ రూరల్: పర్వతగిరిలో..



బతుకమ్మలను నీటిలో వదులుతున్న యువతులు

'నల్సా'తో సమస్యలు పరిష్కరించుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ

మహబూబాబాద్ రూరల్ : న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) టోల్ ఫ్రీ నంబరు 15100ను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ అన్నారు. నల్సా టోల్ ఫ్రీ నంబరుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం ఆయన జిల్లా కోర్టులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయపరమైన సమస్య ఎలా పరిష్కరించుకోవాలో తెలియనప్పుడు (నల్సా) టోల్ ఫ్రీ నంబరు 15100ను వినియోగించుకుకోవాలని తెలిపారు. అదేవిధంగా నల్సా ఆన్‌లైన్ పోర్టల్ ఉపయోగించుకుని సమస్యను నమోదు చేసుకుంటే కోర్టు అధికారులు సమస్యను పరిశీలిస్తారని తెలిపారు. ప్రతివాది సమస్య పరిష్కారానికిరాని పక్షంలో ఫిర్యాదుదారు కోరితే ప్రతివాదిపై కేసు వేసుకునేందుకు ఉచితంగానే కోర్టు అధికారులు న్యాయవాదిని నియమించి సమస్య పరిష్కారానికి ప్రయత్నించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సురేశ్, జిల్లా కోర్టు పరిపాలన అధికారి క్రాంతికుమార్ పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న జడ్జి రవీంద్రశర్మ

కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

జిల్లా వ్యాప్తంగా దేవీనవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం ఆయా గ్రామాలు, పట్టణాల్లో ప్రతిష్టించిన అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



డోర్నకల్: కనకదుర్గ అలంకరణలో..



కురవి: కందికొండలో కుంకుమార్చన పూజలో పాల్గొన్న మహిళాభక్తులు



దుర్గాదేవి అలంకరణలో..



గూడూరు: అయోధ్యపురంలో..



గార్ల: కోట్యానాయక్‌తండాలో దుర్గాదేవికి పూజలు చేస్తున్న భక్తులు

ఐదు గుమ్టీల్లో చోరీలు



చోరీ జరిగిన చిరు వ్యాపారుల గుమ్టీల ప్రాంతం

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ పట్టణం బంధం చెరువు ప్రాంతంలోని ఐదు గుమ్టీల్లో చోరీలు జరిగి సుమారు రూ.లక్ష విలువగల సామగ్రి అపహరణకు గురైంది. బాధితులు లక్ష్మి, రవి, ఇమాం, అనిల్, రామాచారి తెలిపిన వివరాల ప్రకారం... బంధం చెరువు ప్రాంతంలో గుమ్టీలను ఏర్పాటు చేసుకుని చేతి వృత్తులపై ఆధారపడి చిరువ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం గుమ్టీలకు తాళాలువేసి ఇళ్లకు వెళ్లిపోయారు. గురువారం ఉదయం వచ్చి చూసేసరికి గుమ్టీల వెనుక వైపున ఉండే తలుపులు పగులగొట్టి కనిపించగా చోరీ జరిగిందని గుర్తించారు. ఐదు గుమ్టీల్లో వినియోగదారులు, రైతులు మరమ్మతులకు ఇచ్చిన చిన్న, పెద్ద మోటార్లు, టేబుల్ ఫ్యాన్లు, కాపర్ వైర్ల కట్టలు, బ్యాటరీలు, పానర్లు, మిక్సీలు, సీలింగ్ ఫ్యాన్లు చోరీకి గురయ్యాయి. అంతే కాకుండా డ్రిల్లింగ్ మిషన్లు, కొంత మొత్తంలో నగదు, ఇతర సిగరెట్లు, తినుబండారాలు కూడా చోరీ జరిగాయి. పోలీసులు పరిశీలించారు.

పరామర్శ

తొర్రూరు రూరల్: మండలంలోని గోపాలగిరి గ్రామంలో ఎన్నమల్ల వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుమారుడు ఐకేపీ సీసీ పుల్లయ్యతోపాటు కుటుంబాన్ని మాల మహానాడు సంఘం జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ పరామర్శించి.. బియ్యం, నగదును గురువారం అందించారు. ఎన్నమల్ల రాకేశ్, కారం ప్రశాంత్, అంజయ్య, కేశయ్య, సుధాకర్, అశోక్, శ్రీనివాస్, విజయ్, యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్లు అప్పగింత

దంతాలపల్లి: తమ సెల్ ఫోన్లను పోగుట్టుకున్న బాధితులకు సెల్ ఫోన్లు అప్పగించినట్లు ఎస్సై రాజు గురువారం తెలిపారు. మండల కేంద్రానికి చెందిన నల్లగుంట్ల వెంకటేశ్ రెండు నెలల క్రితం, నర్సింహులపేట మండలం పడమటిగూడెం గ్రామానికి చెందిన బాధ రమేశ్ బీరిశెట్టిగూడెం గ్రామానికి వచ్చివెళ్తూ ఆరునెలల క్రితం తన ఫోన్ పోగుట్టుకున్నాడు. దీంతో వారి ఫిర్యాదు మేరకు ఫోన్లను గుర్తించి గురువారం బాధితులకు అందించినట్లు ఎస్సై తెలిపారు.

నరేశ్‌రెడ్డికి ఘననివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

మరిపెడ రూరల్: మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నూకల నరేశ్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీ చైర్మన్ మెరుగు సత్యనారాయణ గురువారం నరేశ్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నూకల అనిరుద్దిన్‌రెడ్డి, నూకల అభినవ్‌రెడ్డిలను పరామర్శించారు. కార్యక్రమంలో అంబరీష, రాము, రవీందర్‌రెడ్డి, రాంలాల్, రమేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో - ఆర్టీసీ బస్సు ఢీ

తొర్రూరు/ తొర్రూరు రూరల్: ఆర్టీసీ బస్సు ఆటో ఢీ కొట్టిన ఘటన గురువారం రాత్రి డివిజన్ కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు సూర్యాపేటకు వెళ్తుండగా పట్టణ శివారు దుబ్బతండా సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న పదేళ్ల చిన్నారి జాటోతు స్వప్నకు తీవ్రగాయాలయ్యాయి. చిన్నారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

క్రమబద్ధీకరణ చేసుకోవాలి

మహబూబాబాద్: లే అవుట్ లేని స్థలాల క్రమబద్ధీకరణకు ఎల్‌ఆర్‌ఎస్ పథకంలో రూ.1,000 చెల్లించిన వారు త్వరగా ఆ స్థలాలను క్రమబద్ధీకరణ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.1,000 చెల్లించిన దరఖాస్తుదారులు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి పెండింగ్ వివరాలు తెలుసుకోవాలన్నారు. ప్రజలు టౌన్ ప్లానింగ్ సిబ్బందికి సహకరించి త్వరగా ఎల్‌ఆర్‌ఎస్ రెండో విడత డబ్బులు చెల్లించాలన్నారు.

క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్లాలి



క్రికెట్ ఆడుతున్న డాక్టర్ వివేక్

కురవి: భక్తితో కలిపి యువకులు క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, యువకులు క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్లాలని కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ మైదానంలో కురవి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి ఉత్సవాల్లో భాగంగా డే అండ్ నైట్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. దుర్గమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. క్రీడాకారులతో కలసి క్రికెట్ ఆడి ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల శిక్షణ కార్యక్రమానికి సహకారం అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కురవి యూత్ సభ్యులు సంగెం భరత్, ఆమెడ మల్లికార్జున్, శరత్, వేమిశెట్టి శ్రీను, సంతోష్, కిసాన్ పరివార్ సంస్థ బానోత్ విష్ణు నాయక్, ఎడెల్లి వెంకన్న, కారంపూడి వెంకటేశ్వర్లు, గణేష్, రామ్మూర్తినాయక్, రవికుమార్, శంకర్‌నాయక్, శివ వర్మ, చిత్తనూరి శ్రీనివాస్, డీవై గిరి, భీమానాయక్, రంగన్నగౌడ్ పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించి ఆదుకోండి



బిల్లులను చూపిస్తున్న శ్రీనివాస్

నెహ్రూసెంటర్: జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి ఆక్సిజన్ సప్లయ్ చేసిన బిల్లు చెల్లించాలని శ్రీనివాస ఎంటర్ ప్రైజెస్ నిర్వాహకుడు బాణాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు. ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం తన ఆవేదన వెలిబుచ్చాడు. జీజీహెచ్‌కు ఆక్సిజన్ సిలిండర్లను సరఫరా చేస్తున్నప్పటికీ మూడు సంవత్సరాలుగా బిల్లులు రాకపోవడంతో అప్పులపాలవుతున్నట్లు చెప్పాడు. కరోనా సమయంలో ఆక్సిజన్ సిలిండర్లను అందించామని, నేటి వరకు బిల్లులు చెల్లించాలని అందరిని వేడుకుంటున్నప్పటికీ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని వాపోయాడు. ఇప్పటి వరకు సుమారు రూ.81 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. త్వరగా చెల్లించి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.